# మిని కవితా ప్రక్రియ నానీలు - వస్తువు శిల్పం

**Dr. M. Ramesh Babu**
Associate Professor, GDC Kukatpally, Medchal - Malkajgiri Dist
Telangana

## 1. పరిచయం:

ప్రాచీన సాహిత్యం పద్యంలో రాజ్యమేలితే ఆధునిక సాహిత్యం వచన కవిత్వంలో రాజ్యమేలింది. ఈ వచన కవిత్వం కూడా అనేక రూపాల్లో విస్తరించి తన అస్తిత్వాన్ని నిలుపుకుంది. కాలానుగుణంగా మార్పులు వచ్చినట్లే సాహిత్యంలోనూ అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆధునిక కవిత్వంలో వచన కవిత్వం, మినీ కవిత్వం, దీర్ఘ కవిత్వంలతో పాటు హైకూలు, రెక్కలు, నానీలు, నానోలు, ముక్తకాలు, టుమ్రీలు, చుక్కలు, వ్యంజకాలు, ముత్యాల సరాలు, మొగ్గలు వంటి నూతన కవితా 'రూప ప్రక్రియలు' తెలుగులో వచ్చాయి. ఇందులో హైకూలు ఒక్కటే విదేశీ కవితా ప్రక్రియ కాగా, మిగతావి తెలుగు సాహిత్యంలోనే పురుడుపోసుకోవడం విశేషం. తెలుగు సాహిత్యంలో వనచ కవిత్వం, మినీ కవిత్వం బాటలో 'నానీలు' కవితారూప ప్రక్రియ ఒక సంచలనాన్నే సృష్టించింది. దీని సృష్టికర్త డా. ఎన్. గోపి. దీనిని ఆయన 1997లో ప్రారంభించాడు. ఈ 'నానీలు' ప్రారంభించిన అనతికాలంలోనే అనేకమంది కవులు అక్కున చేర్చుకున్నారు. వర్ధమాన కవుల నుంచి ప్రముఖ కవుల దాకా 'నానీలు'ను సృష్టించినవారే ఇప్పటికీ ఈ కవితా ప్రక్రియలను రచిస్తున్నారంటే దీని ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు. ఇరవై ఏళ్ళుగా అప్రతిహాతంగా కొనసాగుతున్న ప్రక్రియగా నానీలను చెప్పుకోవచ్చు.

## 2. నానీల శిల్పం:

నానీలు మొట్టమొదటిసారిగా 'వార్త దినపత్రికలో 20 వారాలపాటు సంపాదకీయ పేజీలో ధారావాహికంగా ప్రచురించబడి తెలుగు సాహిత్యలోకానికి కొత్త చూపును ప్రసరించింది. అనంతరం 1998లో 'నానీలు' తొలిసారిగా పుస్తకరూపంలో వెలువడింది. 1997లో తెలుగు సాహిత్యంలో ఒక వినూత్న ప్రక్రియగా ఆవిర్భవించిన 'నానీలు' నేడు ఎందరో కవులు నిత్యం రాస్తూ 'నానీలు' ను నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కారణం నాలుగే పాదాలలో నానీలను ఆవిష్కరించడం. ఈ నాలుగు పాదాల్లో కూడా 20 నుంచి 25 అక్షరాలు మాత్రమే ఉండాలనే నిబంధన ఉంది. 20కి తగ్గకుండా, 25కు మించకుండా నానీలను రాయగలగాలి. అయితే మొత్తం నాలుగు పాదాల్లోని మొదటి రెండు పాదాలు ఒక అంశాన్ని చెబితే, చివరి రెండు పాదాలు మరో అంశాన్ని చెబుతూ సమర్థించేదిగా ఉంటుంది. మొదటి రెండు పాదాలకు చివరి రెండు పాదాలు సమర్థింపు అన్నమాట.

'నానీలు' అంటే 'నావీ నీవీ వెరసి మనవి' అని అర్థం. అంటే నానీలు మనవేనని అర్థం చేసుకోవాలి. మన ఇళ్ళల్లో చిన్న పిల్లవాడిని 'నానీ' అని పిలుస్తుంటాం. అలా తెలుగు కవిత్వంలో 'నానీలు' చిన్నవి. చిన్న చిన్న పదాలతోనే పెద్ద పెద్ద భావాలను ఆవిష్కరించే ప్రయత్నమే 'నానీలు' యొక్క కవితాగుణం. దీనికి అక్షర నియమం తప్పితే ఛందో నియమం లేదు. నాలుగు పాదాల పద్యాన్ని ఛందస్సులో ఆవిష్కరిస్తే, అవే నాలుగు పాదాల నానీలను ఛందస్సు లేకుండా ఆవిష్కరించడం. డా.ఎన్.గోపి 'నానీలు'ను ఒక ప్రతిభావంతమైన వచన మినీ కవితాప్రక్రియగా సృష్టించాడు. అల్పాక్షరాలలో అనంతమైన భావాలను, ఆవిష్కరించే ప్రయత్నం ఈ 'నానీలు'లో కనబడుతుంది.

**3. వస్తువు:**

అనేక విభిన్న వస్తువుల సమాహార రూపం 'నానీలు'. సమాజంలోని భిన్న ప్రవృత్తులను ఆవిష్కరించే ప్రయత్నమే 'నానీలు' ఆవిష్కరించడానికి కారణం. జీవితాన్ని రాపిడిపడితేనే అనుభవాలు అక్షరాలుగా మారి నానీలుగా రూపాంతరం చెందుతాయి. ఒక్కో అనుభవం మానవసంవేదనల ప్రతిరూపం. అనుభూతుల్లో తడిసిన ప్రతి అక్షరసుమాలను 'నానీ' కవితామాలగా ధరిస్తే అది తెలుగు సాహిత్యంలో పరిమళభరితమవుతుంది. సాహితీలోకానికి సుగంధాలను వెదజల్లుతుంది. సంక్షిప్తత, సరళత, సూక్ష్మత, గాఢత, సాంద్రత 'నానీలు'కు పట్టుగొమ్మలు, ఈ కొమ్మలుంటేనే నానీల చెట్టూ ఎదుగుతుంది. నేల సారవంతంగా ఉంటేనే వృక్షాలు సమున్నతంగా ఎదుగుతాయి. నానీలు కూడా అంతే. నానీల్లో ముఖ్యంగా భావ సాంద్రత ఉంటేనే అవి నిలుస్తాయి. కవిత్వపాలు ఉంటేనే మనుగడ సాగిస్తాయి. నానీలు రాస్తున్న కవులంతా దీనిని దృష్టిలో ఉంచుకొనే రాస్తున్నారు. ఇదొక విలక్షణత కల్గిన ఆధునిక నూతన ప్రక్రియ ఇప్పటికీ వందల సంఖ్యలో 'నానీలు'ను కవులు రాస్తున్నారు. వస్తు వైవిధ్యంతో నేటికీ నానీలు వివిధ పత్రికల్లో వెలుడుతూనే ఉన్నాయి. వందల సంఖ్యలో కవితా సంపుటాలు వెలువడ్డాయి.

గోపి రాసిన ఈ నానీ చూడండి

కుండ ముక్కలైందా కుమిలిపోకు
మట్టి మరోరూపం కోసం
సిద్ధమౌతుంది

ఇందులోని రెండు పాదాలు ఒక భావాంశాన్ని చెబితే, మిగతా రెండు పాదాలు సమర్థించేవిగా చెప్పబడింది. చిన్నపాదాలలోనే అనంతమైన భావాన్ని ఈ నానీలో ఆవిష్కరించబడింది. ఈ నానీ సరళపదాలలోనే చెప్పబడింది. చదివితే వినడానికి సులువుగా, భావాంశం చక్కగా అమిరింది. సంక్షిప్తీకరణ నానీల ముఖ్య లక్షణం. అవసరమైన పదప్రయోగాలే తప్ప ఆడంబర, అనవసర పదాలు ఈ నానీల్లో కన్పించవు. సూక్ష్మంలో మోక్షంలో ఉండడం నానీల ప్రత్యేకత.

## 4. నానీల్లో సామాజికత:

ఇంతవరకు వెలువడిన నానీల్లో సామాజికాంశాలతో పాటు ప్రాకృతికత, తాత్వికతలే కాక అమ్మ, నాన్న, గురువు, భక్తి, రైతు, పల్లె, ప్రేమ, దేశభక్తి, చేనేత, కుటుంబం, తెలంగాణ, నగరం, వృత్తులు, జాతిరత్నాలు మొదలైన అంశాలను నానీల్లో బలంగా కవులు చాటారు. ఇంకా విభిన్నమైన వస్తువులతో నానీలను ఆవిష్కరిస్తున్నారు. రాయడానికి సులువైన కవితా ప్రక్రియలో నానీ ప్రక్రియ ఒకటి. ఇదొక దేశియ కవితాప్రక్రియగా తెలుగు సాహిత్యంలో నిలిచిపోయింది. ఎంతోమంది ప్రసిద్ధ కవులు నానీలను తమ గుండెలకు హత్తుకుని నానీ దీపాలను వెలిగించారు.తెలుగు సాహిత్య లోకంలో నానీ ప్రక్రియకు ఊహించలేనంత ప్రాచుర్యం లభించడం నిజంగా నానీ ఒక కవితా ప్రక్రియగా విజయవంతంగా రావడానికి కారణమైంది. ఎన్.గోపి అనంతరం నానీలను సుప్రసిద్ధ కవులు రాయడం విశేషం. డా.ఎస్.రఘు, కోట్ల వేంకటేశ్వరరెడ్డి, ఎస్.ఆర్.భల్లం, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, అంబల్ల జనార్ధన్, డా|| ద్వానా శాస్త్రి, రసరాజు, డా|| సి.భవానీదేవి, డా||వలిమెల భాస్కర్, నాంపల్లి సుజాత, అన్నవరం దేవేందర్, ఆచార్య మసన చెన్నప్ప, ఆచార్య సూర్య ధనుంజయ, నేతల ప్రతాప్ కుమార్, వల్లభాపురం జనార్ధన, డా. భీంపల్లి శ్రీకాంత్ తదితరులు నానీలను బలంగా రాశారు. ఇంకా రాస్తూనే ఉన్నారు.

నానీలను ఎంతరాసినా అది తరగని గని. విభిన్న అంశాలను వైవిధ్యమైనరీతిలో కవిత్వంగా చెప్పడం నానీల్లోనే సాధ్యమవుతుంది. తెలుగులో ఎన్ని మినీకవితా రూప ప్రక్రియలు వచ్చినప్పటికీ ఒక బలమైన రూపప్రక్రియలుగా 'నానీలు' తెలుగు సాహిత్యంలో నిలిచిపోయింది.

ఈ నానీలు బాగా ప్రాచుర్యంలోకి రావడానికి కారణం పత్రికలు తగిన తోడ్పాటునందించడం. వార్త, సుప్రభాతం, విజేత, విశాలాంధ్ర, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, సూర్య, సాక్షి, ప్రజాశక్తి, నమస్తే తెలంగాణ, నవ తెలంగాణ, మన తెలంగాణ, నేటి నిజం, మనం వంటి దినపత్రికలు ప్రతి వారం సాహిత్య పేజీలో ఏ కవి నానీలైన్న అచ్చుకావడం చూస్తూనే ఉ న్నాం. పత్రికలు కూడా నూతన కవితా ప్రక్రియలను ప్రోత్సహిస్తున్నాయంటే వాటిలోని వైవిధ్యతే ప్రధాన కారణం.

నానీ వ్యష్టిగా ప్రారంభమై సమిష్టిగా ఎదిగింది. ఒక సాహితీ శక్తిగా రూపాంతరం చెందింది. ఒక సాహిత్య ప్రక్రియగా అవతరించి వచన కవితా సరసన నిలబడింది. ప్రక్రియ సులువుగా ఉండడంతో తెలుగు కవులంతా దీనివెప్పు దృష్టి సారించారు. నానీలను బలంగా ఆవిష్కరించారు. దీంతో నానీల విజయయాత్ర తెలుగు సాహిత్యంలో కొనసాగింది. ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రెండు దశాబ్దాలకు పైగా ఒక కవితా ప్రక్రియ ఇంకా సజీవంగా కొనసాగుతున్నదంటే నానీ రూపం అందరికీ నచ్చడమే. రూపంలో చిన్నవిగా, భావంలో పెద్దవిగా ఉండడం నానీల విశేష లక్షణం. ఆ రూపశిల్పి గోపి మీద ఉన్న అభిమానమే.

డా।। ఎన్. గోపి నానీలు రాసిన తరువాత మొదటి సారిగా ఆ ప్రక్రియను అందుకుని ప్రముఖ కవి డా।। ఎస్. రఘు అనేక నానీలను రచించాడు. అన్నీ బలమైన నానీలనే రచించడం విశేషం

వంతెన పునాదులు

నీళ్లల్లో

జీవితం పునాదులు
కన్నీళ్లలో

ఇలాంటి నానీలు డా॥ఎస్. రఘు కలం నుంచి పుంఖానుపుంఖాలుగా వెలువడ్డాయి. జీవితాన్ని వడబోసిన నానీ ఇది.

ప్రముఖ కవి కోట్ల వేంకటేశ్వర రెడ్డి 'నగరం' గురించి అద్భుతమైన నానీ రచించాడు. తెలంగాణ ఉద్యమకాలంలో ఆంధ్రవలసవాదులు నగరానికి వచ్చి, నగరాన్ని ఎట్లా విచ్చలవిడితనానికి గురి చూసిందో చక్కగా నానీలో ఆవిష్కరించారు.

నగరాన్ని చూస్తే
అమ్మక్కను చూసినట్లుండేవి

వాడొచ్చిండు

వరస మారింది

ఒకపుడు నగరం అందరినీ ఆలింగనం చేసుకునే ఆత్మీయనేస్తం. వలసవాదులు అడుగు పెట్టారో లేదో వరసలు మారిపోయి నగరం విచ్చలవిడితనానికి అలవాటుపడిందని చెబుతాడు.

పదాలు మామూలువే అయిన ఆవిష్కరించడతోనే దాని విశిష్టత తెలుస్తుంది. భావవ్యక్తీకరణకు నానీలు ఆలంబన కావడంతో ప్రత్యామ్నాయ కవితా ప్రక్రియగా తెలుగు సాహిత్యంలో నిలదొక్కుకుంది. ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి లాంటి వారు కూడా నానీలను గుండెలకు హత్తుకోవడం విశేషం. గ్రామీణ జీవన పరిస్థితులను వర్ణిస్తూ సీమ నానీలును రాచపాళెం ఆవిష్కరించాడు.

వలస తలుపులకు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:9, ISSUE:12(7), December:2020

బ్యాంకు నోటీసా
ఏ దరికి చేరునో

రెండో మరణశాసనం

వలసను మొదటి మరణంగా భావించి, బ్యాంకు నోటీసును రెండో మరణశాసనంగా వర్ణించిన తీరు పల్లె జీవన చిత్రాన్ని కళ్ళకుకడుతుంది. పల్లె ఏ కాలమైనా వలసలకు కేంద్రమై విలసిల్లుతూనే ఉంటుంది.

ప్రముఖ రచయిత్రి డా. సిభవానిదేవి వివాహాన్ని గురించి చెప్పిన నానీ అందరినీ ఆలోచింపజేస్తుంది.

వివాహమా
ఎంతపని చేశావ్ ?

పుట్టింటికే
నన్ను అతిథిని చేసేశావ్

ఇది మహిళలందరికీ వర్తించే సజీవమైన నాని ఆలోచింపజేసే నాని. ఇది నానీలలో బాగా పేలిన నాని. మహిళలకు పుట్టిల్లు, మెట్టిళ్ళు రెండు ఉంటాయి. వారికి రెండూ సమానమే. అయినా మెట్టింటి కడప తొక్కినంక పుట్టినిళ్ళు అతిథి ఇల్లుగా కన్పిస్తుంది. ఇదే భావన పై నానీలో ధ్వనించింది. ఒక వ్యంగ్యంగా, సూటిగా, ప్రశ్నగా చెప్పిన నాని ఇది.

అనాదిగా రైతుది జీవన్మరణ సమస్యే. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మారనిది రైతు బతుకు ఒక్కటే. అలాంటి రైతు గురించి నానీలు కూడా చాలా వచ్చాయి. ప్రముఖ కవి, విమర్శకుడు, భాషావేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ రాసిన నానీల్లో రైతుల వ్యధలను కళ్ళకు కట్టాడు.
నాగలితో

తెడ్డు వేస్తున్నాడు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:9, ISSUE:12(7), December:2020

ఏ దరికి చేరునో

రైతుబిడ్డ

రైతు జీవితాన్ని ఆవిష్కరించిన నానీ ఇది. అతని జీవితమంతా నాగలితో ముడివేసుకునే ఉంటుంది. అలాంటి నాగలి మంచి పంటను పండిస్తే రైతు జీవితం ధన్యమవుతుంది. లేకపోతే జీవితమే అల్లకల్లోమవుతుందనే ధ్వనిని ఈ నానీలో వెల్లడించాడు. కాలం కలిసి రాకపోతే మనిషైనా, మానైనా ఒకటే. ఒకప్పుడు ధాన్యరాశులతో కళకళలాడే పంటపొలాలు నేడు బీళ్ళుగా మారటాన్ని అనేకమంది కవులు నానీల్లో ఆవిష్కరించారు. ప్రముఖ కవి సోమేపల్లి వెంకటసుబ్బయ్య 'రెప్పల చప్పుడు' లోని ఒక నానీలో ఇలా అంటాడు.

పొలం ఒకప్పుడు

వాడికుండే 'కళ్ళం'

కళ తప్పి గాదె

వొట్టిపోయిందంతే

'కళ్ళం' కళ తప్పిందంటే పంట దిగుబడి రాలేదని, పంట సరిగా పండలేదని. పంట పండితేనే రైతన్నకు ఆనందం. దేశానికి సౌభాగ్యం పల్లెలు మమతానురాగాల పల్లెకొమ్మలు. ఇప్పుడవి వాడిపోయిన వాసంతసమీరాలు. ఒకపుడు పల్లెలు ఎలా ఉండేవో చెబుతూ దాస్యం సేనాధిపతి ఇలా అంటాడు.

ఆత్మీయతానురాగాల

మమతలు పంచే

మన పల్లెలు

కాదనగలమా మనం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:9, ISSUE:12(7), December:2020

ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ పల్లెకుపోతే అదే ఆత్మీయత కన్పిస్తుంది. కానీ, అప్పటి మనుషుల్లా నేటి మనుషులు లేరన్నదే జీర్ణించుకోలేని సత్యం. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ మట్టి స్వభావాన్ని నానీలలో చక్కగా ఆవిష్కరించాడు. తను పుట్టిన నేలను నానీల్లో సాక్షాత్కరింపజేశాడు.

కరీంనగర్ జిల్లా
ఎర్రశెల్క నేల
ఎగబడుడు
ఎదురు తిరుగుడు

ఒక పోరాట చైతన్యానికి కరీంనగర్ నేల సాక్షీభూతంగా నిలుస్తుందంటాడు. అచ్చమైన తెలంగాణ భాషను కవి ఇందులో సజీవంగా ప్రకాశింపజేశాడు. ఇలా నానీలను ఎందరెందరో కవులు కొత్తకొత్త అభివ్యక్తితో, వైవిధ్యంతో, విభిన్న అంశాలతో కొత్త రూపాలను సంతరించుకుంటూనే సాగిపోతోంది. 'నానీల నాన్న' అయిన డా. ఎన్. గోపి నానీల విత్తు వేస్తే కవులు మొగ్గలై, మొక్కలై, పూలై, రెమ్మలై, కొమ్మలై రెపరెపలాడుతూనే ఉన్నారు నానీల జెండాలను ఎగరేస్తూ.

## 5. ముగింపు:

ఇలా నానీలు అల్పాక్షరాలలో అనల్పార్థాన్ని బోధించే ఒక వినూత్న కవితా ప్రక్రియగా నానీలు విస్తృత ప్రాచుర్యాన్ని పొందింది. అచిర కాలంలోనే వందలాది నానీలు కవులకు ప్రేరణ గా మారింది. అన్ని భావాలను చెప్ప గలిగే కవితా ప్రక్రియగా, సంక్షిప్తత, సరళత, సూక్ష్మత, గాఢత, సాంద్రత లను చెప్పడనికి అనువైన ప్రక్రియగా నానీలు గుర్తింపును పొందాయి.

## 6. ఉపయుక్త గ్రంథాలు

1. సాహితీ దుందుభి – తెలుగు అకాడమి 2021

2. నానీలు – ఎన్. గోపి 1998

3. జీవన లిపి – డా. ఎన్. రఘు

4. కరోనా నానీలు – కోట్ల వెంకటేశ్వర రెడ్డి